**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : జనవరి 3, 2016
విజయవాడ

## నూతన ఇసుక విధానంపై అఖిలపక్షం జరపాలి.

రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను వేలంపాట వేయాలని నిర్ణయించిన విధానంలో సవరించిన నిబంధనలు ప్రమాదకరంగా వున్నాయి. జలవనరుల శాఖ అధికారులు కూడా చెప్పినట్లు పత్రికల్లో వార్తలొచ్చాయి. దీనిపట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. కేవలం ఆదాయం రాబట్టుకోవాలనే ప్రభుత్వ వైఖరి తో ప్రజల మనుగడకే ప్రమాదకరంగా నిబంధనలను సవరించడాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణం అఖిపక్షం నిర్వహించి ఇసుక త్రవ్వకాల విధి విధానాలను చర్చించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ప్రాజెక్టులకు 500 మీటర్ల లోపు ఇసుక త్రవ్వకాలు సాగించకూడదనే నిబంధనను సవరించి 300 మీటర్లకు కుదించారని, గ్రామీణ రక్షిత మంచినీటి పథకాలకోసం నదులు, వాగులలో వేసిన బావులకు దగ్గరలో కూడా త్రవ్వకాలు చేపట్టడానికి అవకాశం కల్గించడం, ఎంతలోతు వరకు ఇసుక త్రవ్వకాలు చేయవచ్చనే విషయాలలోనూ నిబంధనలు మార్చినట్లు వార్తలొచ్చాయి. ఈ సవరణలు వరదల సందర్భాలలో గ్రామాలకు గ్రామాలే కొట్టుకుపోయే ప్రమాదం వుంది. ప్రాజెక్టులకు ముప్పు వాటిల్లే అవకాశం వుంటుంది. రక్షిత మంచినీటి పథకాలు దెబ్బతింటాయి.

ప్రమాదకరమైన రీతిలో నిబంధనలను సవరించే ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి